www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence 02.

nipuna
Every Wednesday Free Supplement
23 ఏప్రిల్ 2025
పేజీలు 8

**ఆస్కార్ పియాస్ట్రి**

చైనీస్ గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ రేసులో ఆస్కార్ పియాస్ట్రి (మెక్‌లారెన్ డ్రైవర్) విజయం సాధించాడు. మార్చి 23న జరిగిన ఈ పోటీలో పోల్ పొజిషన్‌లో రేసు మొదలుపెట్టిన పియాస్ట్రి 25 పాయింట్లతో టైటిల్‌ను గెలుచుకున్నాడు. లాండో నోరిస్ (మెక్‌లారెన్ డ్రైవర్) 18 పాయింట్లతో 2, జార్జ్ రసెల్ (మెర్సిడెజ్) 15 పాయింట్లతో 3వ స్థానాల్లో నిలిచారు. గతేడాది ఫార్ములా వన్ చాంపియన్ వెర్‌స్టాపెన్ (రెడ్‌బుల్) 12 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు.

# రైతు సంక్షేమ పథకాలు - సహకార సంఘాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఎకానమీ

**గతవారం తరువాయి..**

**పంట రుణ మాఫీ పథకం- 2024**

+ తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా పంట రుణ మాఫీ పథకం-2024ను అమలు చేసింది. ఈ పథకంలో భాగంగా షెడ్యూల్ వాణిజ్య బ్యాంకులు, సహకార క్రెడిట్ సంస్థలు (పట్టణ సహకార బ్యాంకులతో సహా), ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న స్వల్ప కాలిక పంట రుణాలను మాఫీ చేస్తారు.
+ 2024, జులై 15న జీవో 567 ప్రకారం ఈ పథకం మార్గదర్శకాల గురించి తెలియజేసింది. ప్రతి రైతు కుటుంబానికి రూ. 2 లక్షల వరకు అర్హత కలిగిన రుణమాఫీ మొత్తాన్ని వర్తింపజేశారు.
+ ఈ పథకం 2018, డిసెంబర్ 12 నుంచి 2023, డిసెంబర్ 9 వరకు మంజూరు చేసిన లేదా పునరుద్ధరించిన పంట రుణాలను మాఫీ చేస్తారు. 2025, ఫిబ్రవరి చివరి నాటికి పంట రుణ మాఫీ కింద రూ. 20,617 కోట్లు పంపిణీ చేశారు. దీని ద్వారా 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరింది.

**రైతు భరోసా (పంట పెట్టుబడి పథకం)**

+ వ్యవసాయ ఉత్పాదకత, స్థిరత్వాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద పెట్టుబడి మద్దతును సంవత్సరానికి రూ. 12,000కు పెంచారు. భూ భారతి పోర్టల్‌లో నమోదైన భూమి ఆధారంగా అందిస్తారు. ఆర్ఓఎఫ్ఆర్ (అటవీ భూములు – వ్యవసాయ పట్టా భూమి, అటవీ హక్కుల చట్టం) పట్టాదారులు కూడా ఈ పథకానికి అర్హులు.
+ ఆర్ఓఎఫ్ఆర్ అంటే రిజిస్టర్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్.

**రైతు బీమా**

+ రైతు కుటుంబాలకు సామాజిక, ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి తెలంగాణ ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రీమియం చెల్లిస్తుంది.
+ అకాల మరణం సంభవించినప్పుడు రూ. 5 లక్షల బీమా మొత్తం నామినీకి అందిస్తారు. ఈ పథకం నమోదు, క్లెయిమ్ పరిష్కారం, నిధుల బదిలీ పూర్తిగా ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా నిర్వహిస్తారు.
+ ఈ పథకం ప్రారంభం (2018, ఆగస్టు 15) 2025, మార్చి 1 నాటికి మొత్తం 1,50,002 మరణించిన రైతు కుటుంబాలు ప్రయోజనం పొందాయి. ప్రతి రైతు కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 7,500.10 కోట్లు బీమా పంపిణీ చేశారు.

**రైతు నేస్తం**

+ ఈ పథకం ద్వారా 532 గ్రామీణ మండలాలను కవర్ చేస్తూ రైతు వేదికల్లో 566 వీడియో కాన్ఫరెన్సింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ఈ యూనిట్ల ద్వారా జూమ్, యూట్యూబ్ లైవ్ వంటి వేదికల ద్వారా రైతులు, శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారుల మధ్య ప్రత్యక్ష సంభాషణల చేయవచ్చు.
+ ఈ పథకంలో భాగంగా ప్రతి మంగళవారం పీజేటీఎస్ఏయూ (ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ) నిపుణులు ప్రస్తుత వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ సమస్యలకు వినూత్న పరిష్కారాలను ఇస్తుంది. 2025, జనవరి 7 వరకు 40 ఎపిసోడ్లు ఈ కార్యక్రమం నిర్వహించారు.
+ ఈ పథకాన్ని 4,10,457 రైతులు ఉపయోగించుకొనగా, దీనిలో మహిళా రైతుల సంఖ్య 76,102. ఈ పథకానికి వ్యవసాయ, అనుబంధ విభాగ అధికారులు 82,733 మందికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కోసం రూ. 96,637 కోట్లు వ్యయం చేస్తారు.

**విత్తన సరఫరా, నియంత్రణ**

+ 2024 వానకాలంలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎస్‌డీసీ (తెలంగాణ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), ఎన్ఎస్‌సీ (నేషన్స్ సీడ్ కార్పొరేషన్) వంటి ఏజెన్సీల ద్వారా 60 శాతం సబ్సిడీలో పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేస్తారు.
+ 2024-25లో రూ. 64.65 కోట్ల సబ్సిడీ విలువ కలిగిన 1.16 లక్షల క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేస్తారు.
+ సీడ్స్ (కంట్రోల్) యాక్ట్– 1983 ప్రకారం నాణ్యమైన విత్తనాలను నిర్ధారించడానికి, విత్తన లైసెన్సింగ్ మొదలైన అంశాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేస్తున్నారు.
+ నకిలీ, అక్రమ విత్తనాల రవాణా అరికట్టడానికి ఈ చట్టం ఉపయోగపడుతుంది.
+ రాష్ట్ర వ్యాప్తంగా 2 నోటిఫై విత్తన పరీక్ష ప్రయోగశాలలు, 8 సింగిల్ విండో ప్రయోగశాలలతో ఈ చట్టం ద్వారా అమలవుతున్నాయి.
+ 2023-24లో 42.33 ఎల్ఎంటీ ల ఎరువులు కేటాయించగా సరఫరా అయింది 39.92 ఎల్ఎంటీ
+ 2024-25లో 44 ఎల్ఎంటీల ఎరువులు కేటాయించగా 33.49 ఎల్ఎంటీ (2025, ఫిబ్రవరి)

**ఉద్యానవన రంగం (హార్టికల్చర్)**

+ తెలంగాణలో హార్టికల్చర్‌లో ఎక్కువ దిగుబడి సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కింది పథకాలను అమలు చేస్తున్నాయి.
+ తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (టీజీఎంఐపీ), స్టేట్ హార్టికల్చర్ మిషన్ (2005 నుంచి ఈ పథకాన్ని ఎంఐడీహెచ్ (మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్), రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై), నేషనల్ బ్యాంబూ మిషన్, సబ్ మిషన్ ఆఫ్ అగ్రోఫారెస్ట్రీ, జాతీయ మిషన్ ఎడిబుల్ ఆయిల్స్– ఆయిల్ పామ్ (2021-22)
+ 2023-24లో రాష్ట్రంలో ఉద్యానవన పంటల విస్తీర్ణం 12.96 లక్షల ఎకరాలు. ఉత్పత్తి 42.58 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ఎంటీ).
+ మామిడి, నారింజ, నిమ్మ, జామ, దానిమ్మ, టమాట, వంకాయ, ఆయిల్ పామ్, జీడిపప్పు, మిర్చి, పసుపు రాష్ట్రంలో పండించే ప్రధాన ఉద్యానవన పంటలు.

| రంగం | విస్తీర్ణం (లక్షల ఎకరాల్లో) | ఉత్పత్తి (ఎల్ఎంటీల్లో) |
|---|---|---|
| 1) పండ్లు | 4.16 | 18.65 |
| 2) కూరగాయలు | 1.13 | 11.17 |
| 3) సుగంధ ద్రవ్యాలు | 4.33 | 9.31 |
| 4) ఆయిల్ పామ్ | 2.03 | 2.77 |
| 5) ప్లాంటేషన్, ఆగ్రోఫారెస్ట్రీ, ఇతరాలు | 1.09 | 0.08 |
| 6) పూలు | 0.08 | 0.57 |
| 7) ఔషధ, సుగంధ పంటలు | 0.006 | 0.03 |
| **మొత్తం** | **12.96** | **42.58** |

**ఆయిల్ పామ్**

+ సంవత్సరానికి దాదాపు 100 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్‌తో అతిపెద్ద పామాయిల్ వినియోగదారుల్లో ఒకటైన భారతదేశంలో ప్రస్తుతం 11.37 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతుంది. ఏటా 22.48 లక్షల మెట్రిక్ టన్నుల తాజా పండ్ల బంచ్‌లు, 3.96 లక్షల మెట్రిక్ టన్నుల ముడి పామాయిల్ ఉత్పత్తి చేస్తుంది.
+ 2025-26 నాటికి తెలంగాణ 3.125 లక్షల ఎకరాల నిర్దిష్ట లక్ష్యంతో 16.25 లక్షల ఎకరాలు జోడించాలని నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్– ఆయిల్ పామ్ లక్ష్యంగా పెట్టుకుంది.
+ 2020-21 నాటికి తెలంగాణలో కేవలం 46,324 ఎకరాల్లో మాత్రమే ఆయిల్ పామ్ సాగు జరిగింది. ఇది ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకే పరిమితమైంది.
+ నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్–ఆయిల్ పామ్ (ఎన్ఎంఈవో–వోపీ) 2021-22లో ప్రారంభించడంతో ఈ కార్యక్రమం హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలు మినహా రాష్ట్రమంతా విస్తరించింది. దీనిలో భాగంగా 43 నర్సరీలతో పాటు 31 జిల్లాల్లో 14 ప్రాసెసింగ్ కంపెనీలు పని చేస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెంలో టీఎస్ ఆయిల్ ఫెడ్ 2 యూనిట్లు గంటకు 120 ఎంటీలను కలిగి ఉన్నాయి. మరో 5 మిల్లులను స్థాపించనున్నారు.
+ 2024-25 నాటికి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు దాదాపు 2.34 లక్షల ఎకరాలకు చేరుకుంది. దీనిలో ఎన్ఎంఈవో–వోపీ కార్యక్రమం ద్వారా 1.87 లక్షల ఎకరాలుగా ఉంది.

**మైక్రో ఇరిగేషన్– పర్ డ్రాప్ మోర్ క్రాప్**

+ 2025, జనవరి 10 నాటికి రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ రూ. 363 కోట్ల వ్యయంతో 74,313 హెక్టార్లను సూక్ష్మ నీటి పారుదల కింద విజయవంతంగా తీసుకువచ్చింది.

**మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ (ఎంఐడీహెచ్)**

+ ఈ పథకం ద్వారా కొత్త ఉద్యానవనాలను ఏర్పాటు చేయడంలోను, వనరులను సృష్టించడం, పంట అనంతర నిర్వహణకు మద్దతివ్వడం, మార్కెటింగ్‌ను మెరుగుపరచడం, యాంత్రీకరణ ప్రోత్సహించడం చేస్తుంది.
+ ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 7016 యాంత్రీకరణ పరికరాలు, పనిముట్లు పంపిణీ చేశారు. 43 కోల్డ్ స్టోరేజీలు, 391 ప్యాక్ హౌస్‌లు, 85 పసుపు పాలిషింగ్ యూనిట్లు, ఇతర సౌకర్యాలకు మద్దతివ్వడం ద్వారా పంట అనంతర నష్టాలు తగ్గాయి. పాలీ హౌస్ కల్టివేషన్ ప్రదర్శనలు, రైతు శిక్షణ కోసం జీడిమెట్లలో 8 విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు, 2 టిష్యూ కల్చర్ ల్యాబొరేటరీలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కూడా ఈ పథకం సహాయపడింది.

**పశు సంపద, పాడి పరిశ్రమ అభివృద్ధి**

+ జాతీయ పశుగణన– 2019 ప్రకారం రాష్ట్రంలో మొత్తం పశు జనాభా 3.26 కోట్లు. ఇది 2012 నుంచి 22 శాతానికి పెరిగింది.
+ ప్రాథమిక రంగంలోని పశు పోషణ



ఉపరంగం ద్వారా 2023-24కు స్థూల రాష్ట్ర విలువ జోడింపు (జీఎస్‌వీఏ)నకు ఈ రంగం సహకారం రూ. 96,908 కోట్ల నుంచి 2023-24లో రూ. 1,02,835 కోట్లు పెరిగింది.

**మత్స్య సంపద: ఫిషరీస్**

+ 2024-25కు చేపల ఉత్పత్తి లక్ష్యం 4,81,421 టన్నులు కాగా 2025, జనవరి నాటికి 3,69,489 టన్నుల ఉత్పత్తి జరిగింది. అంటే లక్ష్యంలో 76.8 శాతానికి చేరుకుంది. మంచినీటి రొయ్యల ఉత్పత్తి లక్ష్యం 18,366 టన్నులుగా ఉండగా, 11,845 టన్నుల ఉత్పత్తి అయింది. మొత్తం లక్ష్యంలో 64.5 శాతం లక్ష్యం చేరుకుంది.

**సాయిల్ హెల్త్**

+ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై)లోని సాయిల్ హెల్త్ అండ్ ఫర్టిలిటీ కాంపొనెంట్ కింద సాయిల్ హెల్త్ మేనేజ్‌మెంట్, సాయిల్ హెల్త్ కార్డ్ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి.
+ 2024-25లో ఈ పథకం 1.58 లక్షల మట్టి నమూనాలను సేకరించింది. రెండు కొత్త ల్యాబ్‌లను ఏర్పాటు చేసి, రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న 17 సాయిల్ టెస్ట్ ల్యాబ్‌లను (ఎస్‌టీఎల్) బలోపేతం చేయాలని యోచిస్తుంది. అదనంగా స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ (ఎస్ఎస్‌హెచ్‌పీ) తెలంగాణ వ్యాప్తంగా 44 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు.
+ 2015, జనవరి 15 నాటికి మొత్తం 1,03,486 మట్టి నమూనాలు సేకరించారు. సాయిల్ హెల్త్ కార్డ్ పోర్టల్ ద్వారా 12,578 సాయిల్ హెల్త్ కార్డులు రూపొందించారు.

**వ్యవసాయ యాంత్రీకరణ**

+ వ్యవసాయ యాంత్రీకరణ ప్రధాన లక్ష్యం పంటల ఉత్పాదకతను మెరుగుపరచడానికి సబ్సిడీపై కస్టమ్ హైరింగ్ సెంటర్ల (సీహెచ్‌సీ) ద్వారా వివిధ వ్యవసాయ యంత్రాలను సరఫరా చేసి వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం, వ్యవసాయ కార్మికులపై భారం తగ్గుతుంది.
+ 2024-25కు వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 50 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

**ఈ–నామ్ (ఎలక్ట్రానిక్ జాతీయ వ్యవసాయ మార్కెట్ పథకం)**

+ ఈ–నామ్ ద్వారా సుమారు 175 రకాల వస్తువులను వర్తకం చేస్తారు.
+ 2024, నవంబర్ 30 నాటికి ఈ–నామ్ విధానం ద్వారా రూ. 25,456 కోట్ల విలువైన 70.41 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తికి సంబంధించిన వ్యాపారం జరిగింది. రిజిస్టర్ చేసుకున్న వ్యాపారుల సంఖ్య 6308, రిజిస్టర్ చేసుకున్న కమిషన్ ఏజెంట్లు 5135, నమోదైన మొత్తం రైతుల సంఖ్య 18,23,951.

**తెలంగాణ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (టీజీఎస్‌డబ్ల్యూసీ)**

+ రాష్ట్ర విభజనకు ముందు తెలంగాణలో నిల్వ సామర్థ్యం 2.53 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా ప్రస్తుతం నిల్వ సామర్థ్యం 6.1 ఎల్ఎంటీ లకు క్రమంగా పెంచింది.

**సహకార సంఘం**

+ రాష్ట్రంలో 60,515 సహకార సంఘాలు ఉన్నాయి. ఈ సహకార సంఘాలన్నీ (ప్రాథమిక, జిల్లా, రాష్ట్ర స్థాయి) తెలంగాణ పరస్పర సహాయ సహకార సంఘాల చట్టం, తెలంగాణ సంఘాల చట్టం 1964 కింద నమోదయ్యాయి.

**తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (టీజీ ఎంఏఆర్‌కేఎఫ్ఈడీ)**

+ తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (టీజీ మార్క్‌ఫెడ్) తెలంగాణ వ్యాప్తంగా 594 సహకార సంఘాల నికర సభ్యత్వాలతో సహకార రంగంలో ఒక అత్యున్నత సంస్థ.
+ ప్రాథమిక సహకార సంఘాలు (పీఏసీఎస్), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీలకు ఎరువులు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీలకు ఎరువుల నిల్వ, సరఫరా కోసం ప్రభుత్వం టీజీ మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నామినేట్ చేసింది.
+ రాష్ట్రంలో 909 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. ఈ సహకార సంఘాల్లో 32 లక్షల మంది రైతులకు సేవలను అందిస్తున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 7161 కోట్ల రుణాలను అందించారు.

**వ్యవసాయ ఎగుమతులు**

+ **2023-24లో రాష్ట్రం నుంచి ఎగుమతులు అయిన వ్యవసాయం, అనుబంధ రంగాల ఉత్పత్తులు.**

| అంశం | ఎగుమతుల విలువ |
|---|---|
| 1) కాఫీ, టీ, మసాలాలు | రూ. 2,871 కోట్లు |
| 2) తృణ ధాన్యాలు | రూ. 1919 కోట్లు |
| 3) పత్తి | రూ. 740 కోట్లు |
| 4) మాంసం | రూ. 662 కోట్లు |

**తెలంగాణ వ్యవసాయం, రైతుల సంక్షేమ కమిషన్**

+ ఈ కమిషన్‌ను జీవో 36 ప్రకారం 2024, సెప్టెంబర్ 6న ఏర్పాటు చేశారు. వ్యవసాయ రంగాన్ని, రైతు సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. సుస్థిర వ్యవసాయాభివృద్ధికి భరోసా ఇవ్వడం అన్ని వర్గాల రైతుల జీవనోపాధిని పెంచడం వంటి బాధ్యతలు ఈ కమిషన్ నిర్వహిస్తుంది.
+ ఆధునిక పద్ధతుల ద్వారా పంట ఉత్పాదకతను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, రసాయన వినియోగాన్ని తగ్గించడం, సమర్థవంతమైన వనరుల నిర్వహణను నిర్ధారించడం దీని లక్ష్యాలు.
+ ఇది పట్టు పరిశ్రమ, ఉద్యానవన, పశుపోషణ, మత్స్య పరిశ్రమల వంటి అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తూ, శిక్షణ, మార్కెట్ విధానాలను పెంచడానికి ప్రయత్నిస్తుంది.
+ ఈ కమిషన్‌లో ఒక చైర్మన్, ఆరుగురు సభ్యులు, కార్యదర్శి నేతృత్వంలో ఈ కమిషన్ వ్యవసాయ రంగాన్ని మెరుగుపరచడానికి, వ్యవసాయ కుటుంబాలకు ఆదాయ భద్రతను పెంపొందించడానికి వ్యూహాత్మక చర్యలపై ప్రభుత్వానికి సలహాలను ఇస్తుంది.

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకానమీ ఫ్యాకల్టీ
హైదరాబాద్
9866709280

